Regd No. N. 45 / M. 3813

గోలకొండ కవులసంచిక చందాదారులకు ౧ రూపాయి మాత్రము. గోలకొండ పత్రిక (?), హైదరాబాదు-దక్కను.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైద్రాబాద నిజాంరాష్ట్ర పరిపాలనము. గోలకొండ బుక్ డిపో, హైద్రాబాదు.

సంపుటము ౧౨ | హైద్రాబాదు-దక్కన్ | శా.శ.౧౮౬౦ బహుధాన్య నామసంవత్సర చైత్ర బ॥ ౧౩ | (౨౪ ఖుర్దాద్ ౧౩౪౭ ఫ.) గురువారము | సంచిక ౯౯

సంతాపము

ఎ. సీతాకుమారి.

గీ కాంతమా విశ్వదాతను బోలుఖునని, దేశ, భాషా, కళాపోషు, త్యాగధను నాయకుని సంఘసంస్కార్తు న్యాయహితుని గాంచబోమిప్డ ముందునీగర్భమందు.

విశ్వదాత మనకిక లేడు, దేశోద్ధారకుడు, భాషోద్ధారకుడు, కళోద్ధారకుడు, మనల్ని వదలి పెట్టి, తన పంచప్రాణా—అమృతాంజనము, ఆంధ్ర పత్రిక, వారపత్రిక, భారతి, ఆంధ్ర గ్రంథమాల, ల్ని వదలిపెట్టి, ఆంధ్ర రాష్ట్రోద్యమానికి హస్తోదకమిచ్చి ఆ మాత హృదయంలో ఆరనిచిచ్చు రగుల్చి, అస్తమించి పోయినాడు.

దేశభక్తుణ్ణి, ఒక్క కాంగ్రెసు సంస్థలకే కాదు, రాజకీయాలలో సంబంధంలేని సారస్వతసంస్థలకే గాదు. లేవ మతస్థుణ్ణి సనాతన ధర్మ సంస్థలకే కాదు, అతని పోషణ లభించింది కాంగ్రెసు సంఘాలకు, సినిమా కంపెనీలకు గాన పరిషత్తులకు, నాట్యపరిషత్తులకు, విద్యా సంస్థలకు, స్త్రీ సమాజములకు లేయేల అతని విశ్వదాతృత్వానికి హద్దులు ఆంధ్ర దేశాన్నే కాక అఖిల భారత దేశాన్ని కూడా దాటిపోయినాయి.

ముందెప్పటిమాటో కాదు వర్తమానంలోనే ఆంధ్రుల్లో, ధర్మదాతలు కొదువలేదు. రాజకీయ నాయకులకు కొలితిలేదు, ప్రతిభా సంపాదనులకు లోటులేదు, కళా ప్రపూర్ణులకు కరువులేదు. కాని... ఇవ్వన్ని మహద్గుణాలు ఒక్కచోట ఒక్క వ్యక్తిలో కలిగిన మహోదారుడైన మహాపురుషుడు భూత భవి ష్యత్తుల్లో ఉండబోడు. ఇలాంటి మహనీయులు యుగానికి ఒక్కరో... ఇద్దరో... మాత్రమే కలుస్తారు... ఏరే యుగపురుషులు. [illegible]

[illegible]

తుపాకులచే ౩౨ మంది ఒకటేపెట్టున మరణించుట, ౪౮ మంది గాయపడుట

మైసూరు జాతీయ పతాక సత్యాగ్రహులపై పోలీసు కాల్పుల ఫలితములు

గ్రామస్థులు సమూహము చెదరిపోవ నిరాకరించుట

(గోలకొండ విలేఖరి)

బెంగళూరు ఏప్రిలు ౨౬.

మైసూరు సంస్థానమందు కాంగ్రెసు వారు సాగించుచున్న జాతీయ పతాక సత్యాగ్రహోద్యమము భీకరరూపము దాల్చినది. కోలారు జిల్లాలో బెంగళూరుకు సుమారు ౫౦ మైళ్ల దూరములో విదురస్వాతం అను గ్రామములో ఒకతోటలో బహిరంగసభయందు సుమారు ౧౦౦౦౦ మంది జనులు చేరియుండిరి. యు, బహిరంగముగ ఉపన్యాసములు చేయుచుండనియు. వారలకు జిల్లా మేజిస్ట్రేటు ఆజ్ఞ యొసగియుండెను. కాని ఆయాజ్ఞకు వ్యతిరేకముగా ఆంతమందిజనులు అక్కడ చేరినతర్వాత జిల్లా మేజిస్ట్రేటు ఆగుంపును అక్రమ సంఘమని ప్రకటించి, ఆగుంపులోని జనులు లేచిపోవుటకు అయిదునిమిషములు గడవొసగిరి, అయిదు నిమిషములు దాటినను గుంపు కదలలేదు. అందుపై పోలీసు వారలు తుపాకులు ప్రేల్చిరి. అందుచే ౩౨మంది వెంటనే మరణించిరి. ౪౮ మందికి ఘోరములైన గాయములయ్యెను.

ని ౧౦మందివరకు మరణించినట్లును, కొద్దిమందికి మాత్రము గాయములైనట్లును చెప్పుచున్నారు.

మన్నా రైతుల పన్నుల నిరాకరణపు పట్టు ఘనీభవించుట

సంస్థాన దయా దాక్షిణ్యముచే వచ్చినదాని నంగీకరించకుడు

మన్నా రైతులకు సర్దారు వల్లభాయి పటేలుగారి సందేశము

సంస్థానాదాయమును అన్నివైపుల అరికట్టుటకు రైతుల నిశ్చయము

అహమ్మదాబాదు ఏప్రిలు ౨౫

నేడు ఇంద్రపురగ్రామ పీమతెలుపల మన్నా సంస్థానమందలి అన్నిగ్రామముల రైతులును ఒక మహాసభచేసిరి. ఆసభయందు ఉపన్యసించినవారలు మన్నా సంస్థానరైతులలో కలిసి తమహక్కులకై ఐకమత్యముతో పోరాడుటకు సన్నాహములు చేయవలసినదని సబకాంతా ఏజన్సీక్రిందనున్న అన్ని సంస్థాన ప్రజలకును విజ్ఞప్తి చేసికొనిరి.

ఈమహాసభకు సర్దారు వల్లభాయి పటేలుగారొక సందేశముపంపిరి. మన్నా సంస్థానము వారు దయా దాక్షిణ్యమను భావముతో నిచ్చు దేనిని గాని అంగీకరించవలదని ఆసందేశములో పటేలుగారు రైతులను కోరిరి. [illegible]



[illegible]

మధ్య రాష్ట్రములో న్యాయశాఖ మంత్రి చర్యను గూర్చిన విచారణ

కలకత్తా: ఏప్రిల్ ౨౪

మధ్యరాష్ట్రములో జాఫర్ అను నీచనేరము గావించి శిక్షననుభవించు చుండిన ఖైదీని విడుదల చేసిన న్యాయ శాఖా మంత్రి షెరీఫ్ గారి చర్య సక్రమ మా కాదాయను అంశమును తేల్చుటకై నియుక్తుడైన పూర్వపు హైకోర్టు జడ్జి సర్ మన్మథ్ నాథ్ ముఖర్జీగారు ఇప్పుడు తాము పరిష్కరించవలసిన విషయమునకు సంబంధించిన పత్రములన్నింటిని పరిశీలించుచున్నారు. పరిశీలన పూర్తియగుటతోనే తమ నివేదికను కాంగ్రెసు అధ్యక్షుడును బాబు సుభాషచంద్రబోసు గారికి రానున్న కార్యకారిణీసంఘ సమావేశమునకు ముందె అందజేసెదరు.

బ్రిటను ఐర్లాండుల ఒడంబడికపై సంతకములు

లండన్ ఏప్రిల్ ౨౫

బ్రిటనుకును ఐర్లాండునకును కుదిరిన ఒడంబడికపత్రముపై నేటి అపరాహ్ణమున ౩ గం. ౨౫ ని.ల వేళ సంతకములు చేయబడినవి. సముద్రరు. బ్రిటను ఐర్లాండులు పరస్పరము [illegible] యున్న మొత్తముల పరిష్కారము చేయబడినందున ఇపుడు నవంబరు ౩౦వ తేదిలోగా ఐర్లెండు బ్రిటిషువారికి ఒకకోటి పౌనులు చెల్లించినచో ఒకరికొకరు బాకీలేకుండపోవునని నిర్ణయించబడినది. కాని ౧౯౨౫ డిసెంబరు ఒడంబడికక్రింద ప్రతిఏట ౨౫౦ పౌనులు బ్రిటనుకు ఐర్లెండుకే చెల్లించబడుచునే యుండును. ఇక బ్రిటను ఐర్లెండులు ఒకదానిపైనొకటి [illegible]

మతబోధకులపై నిర్బంధములు

హైదరాబాదు ఏప్రిల్ ౨౭

[illegible]

ఎన్నడులేనీ నిరాశలో పడినాను

జిన్నాతోటి సంభాషణను గూర్చి విపరీతమైన ఆశలు పెట్టుకొనవలదు

హిందూ ముసల్మానుల ఐకమత్యసాధనకై విశ్వప్రయత్నములను చేయగలను

మహాత్ముని అర్ధరాత్రి లేఖ



వర్ధా: ఏప్రిలు ౨౩.

గాంధిమహాత్ముడు యావద్భారత దేశపు ముస్లింలీగు అధ్యక్షుడగు మహమ్మదలీ జిన్నా గారితో హిందూ ముసల్మాను ద్వేషనిర్మూలన మార్గమునుగూర్చి సంభాషించునని పత్రికలలో తెలియగా ప్రజలు ఉత్సాహము పొందసాగిరి, ఇది గమనించి గాంధి మహాత్ముడు ఈ క్రింది ప్రకటన కావించినాడు:—

"నాకును శ్రీ జిన్నా గారికిని జరుగనున్న సంభాషణలను గూర్చి సమాచారమును చాలచోట్ల అందరును చెప్పుకొనుచుండుటయే గాక, కొందరు ఈ సంభాషణ [illegible] వద్దనియు నన్ను తీక్ష్ణముగా భయపెట్టుచున్న మిత్రులు లేకపోలేదు. కాబట్టి ప్రజలను నా విశ్వాసములోనికి తీసికొని, ౨౮ వ తేదినాడు శ్రీ జిన్నా గారితో నేను ఏందుకు, ఎట్లు సంభాషించునదియు చెప్పుట మంచిది.

[illegible]

భాషణ ఏదిగాని వదుర్చు అంశములు గావు.

అదికాంగ్రెసు అధ్యక్షునికిని, ముస్లింలీగు అధ్యక్షునికిని పరస్పరముజరుగవలసియుండును. నేను హిందువునను కొనుచున్నను ఈ ప్రయత్నము చేయుటలేదు. నిజముగా హిందువులైన వారలు నన్ను తమప్రతినిధిగ అంగీకరించనేఅంగీకరించరు. కాబట్టి హిందూముసల్మానుల ఐకమత్యమునకై యావజ్జీవము ప్రయత్నము చేయుచున్నవాడ [illegible] జీవించియున్నది. దానికై ఆమె ప్రాణము వలను సంతోషముతో అర్పణ చేయగలను. [illegible] జిన్నా గారిని దర్శించబోవుచున్నాను. హిందూ ముసల్మానుల ఐకమత్యమును సాధించుటకై నాకు చేతనైనదంతయు చేయుగలను. [illegible]

గాంధి గారి ప్రయాణము

వర్ధా: ఏప్రిలు ౨౪.

[illegible]

జిన్నా గారు గాంధిగారికై వేచియున్నారు

బొంబాయి: ఏప్రిలు ౨౪.

[illegible]

పౌరసంఘ మొకటి యుండవలెను

అ. వే. దత్తాత్రేయ శర్మ

ప్రజాశయము గుర్తెరింగి దైవముగూడను సహాయమయ్యెను. కోరినవిధముగ హిందువుల పక్షమున త్రిమూర్తులు శ్రీయుతులు రంగాచారి, సాబ్బేగు రాఘవయ్య, డాక్టరు నారాయణరావు గార్లు యెన్నికలయందు కృతార్థులైరి. సాధారణముగా యెన్నికలు జరుగుటకు పోటర్లకు మెంబర్లు హిరణ్యాక్షవరము లొసంగుటయు తరువాత వారు ప్రజాప్రతినిధుల మన్నభావ మినుమంతయు లేక యిచ్చవచ్చినరీతి కార్యములొనర్చుటయు పరిపాటియైయున్నది. నేటిమన త్రిమూర్తులు పూర్వమార్గమునగాక తమనెన్నుకొన్న ప్రజల ఆశయముల గుర్తెరింగి మెలంగుదురని ప్రజలు విశ్వసించుచున్నారు. పౌరమహాశయులు వీరి నెన్నుకొనుటతోనే తమకర్తవ్యము ముగిసినదని తలంపరాదు. ముందున్నది ముసళ్ల పండుగన్నట్లు తామొనర్పవలసిన కార్యమంతయు ముందేయున్నది. నేడు బోర్డునందు ప్రవేశించిన సభ్యులు తాము జేయు కార్యములకెవరి కుత్తర వాదులయ్యెదరు? వారినెన్నుకొనిన యీమూడువేల యోటర్లకా? అందులో యీ మొత్తము వోటర్లు తమవోట్లనీ ప్రతినిధులకే యొసంగలేదు. ఎవరు ఎవరికి యుత్తరవాదులు? ప్రతిమెంబరు తననెన్నుకొనిన ప్రజలకేయుత్తరవాదము వహించునా? అట్లు పొసగును! అటులయిన వీరు కావించు కార్యముతో ప్రజాభిప్రాయమును బురస్కరించుకొని యుందురా? ఇట్టి ప్రశ్నలనేక ముద్భవించును. కాన సికింద్రాబాదు పురజనులమగు మనకర్తవ్య మీయెన్నికలతో ముగియలేదు? హిందూసంఘ పక్షమున యెన్నుకొనబడిన సభ్యులుముగ్గురు యథావిధి ప్రయత్నించి సికింద్రాబాదు సివిక్సంఘము నొకటి యేర్పరచవలయును. వారుగాను న్న ప్రజానాయకులను కొనువారైనను యత్నించి యిట్టిసంఘమొకటి నెలకొల్పవలయును. అట్టిసంఘమునందు పౌరమహాశయు లెల్లరు సభ్యులుగా జేరవలయును. ఇదిమిగుల ముఖ్యమైనది. అట్లు మనమెల్ల యేకీభవించి యేకాశయములపై కేంద్రీకరించిన శక్తితో మనకష్టముల నిరూపించి మనసౌకర్యముల గుర్తెరింగి సభ్యులకు నిరూపించినవాడే యీనాడు మన వయత్యవసరము. ఈసంఘమే లేకపోయిన సభ్యులెవరికి జవాబుదారీగా నుందురు! తలయొక్కొక్కమాట చెప్పినపుడు జరుగునా కావున సంఘస్థాపన యత్యవసరము.

స్థాపనమునందు ఆలోచింపవలసిన విషయములు పెక్కుగలవు. నానకిటలాయింటు యెలక్ట్రిలు లేకపోయినప్పటికి సికింద్రాబాదు పౌరులెల్లరు జాతిమత వివక్షతలేక సార్వజనికముగా నొక ధ్వజముక్రిందజేరి కృషిసాగించు టత్యుత్తమమైన కార్యము. అట్టి మహత్కార్యమునకు పౌరమహాశయులెల్లరు పనిబూని దీక్షతో కృషిసల్పితేగాని ఆశీష్టములు నెరవేరవు. ప్రస్తుత మట్టి మహదాశయము నెరవేరుట కనుకూలవాతావరణము సంభవము గానిరెడల హిందూప్రజాపక్షమున నేని యిట్టిసంఘస్థాపన యత్యవసరము. కావున మొనర్చక విజ్ఞానవంతులగు పౌరమహాశయులు ఎన్నికలందు యెంతయో కష్టపడి కృషియొనర్చిన ప్రజాసేవకులీవిషయమును విస్మరింపక యగ్రగాములై యథావిధి తగు ధర్మము నెరవేర్తురు గాక. పౌరులుసత మకర్తవ్యము విస్మరింపక యిట్టివారికి చేయూతనొసంగి యీ మాసాంతములోనే యిట్టిసంఘమొకటి స్థాపింప సర్వవిధముల జతనం బొనరింతురు గాకయని ప్రార్థించుచున్నాడను.

జ్వరపడిన తర్వాత అద్భుతమైన బలము

ఆలెక్సు మిరాండాగారిట్లు వ్రాయుచున్నారు:

"ఒక పెద్దజ్వరము తగిలినతర్వాత, మరల యింకొకపర్యాయము జబ్బుపడితిని చాల అలసిపోతిని. తిన బుద్ధిఅగుపడికాదు. వాంతి యగుచుండెడిది. చాల బలహీనము కలిగెను. డాక్టరు హార్లిక్సుపుచ్చుకొన్నయెడల త్వరలో బలము చేకూరునని చెప్పెను. అదే వాకడుపులో మొదటనిలచిన ఆహారము. త్వరలో కోలుకొంటిని. అప్పటినుండి శక్తివంతుడనైతిని. తిరిగి జ్వరము రాలేదు, నేను ఇక ఎల్లప్పుడు హార్లిక్సు ఇంట్లోనుంచెదను."

ఆలెక్సు మిరాండాగారు, గోవా.

యీరోజే హార్లిక్సు కొనండి!

అంతటా దొరుకుతుంది

గోలకొండపత్రిక

బహుధాన్య నామ సం॥ర చైత్ర బ॥ ౧౩

గురువారము

క్షయరోగ నివారణా ప్రణాళిక

క్షయరోగము చాలమొండి వ్యాధులలో నొకటి. దీని దెబ్బకు తాళజాలక ప్రాణము లర్పించు వారల సంఖ్య భారత దేశమందు నానాటికి హెచ్చుచుండుట వలని, భారత ప్రభుత్వమువారు దాని నివారణకు, శ్రద్ధగా ప్రయత్నించుచున్నారు. ఇటీవల నే వైస్రాయి లిన్లిత్గోగారి సతీమణి క్షయరోగ నివారణనిధి నొకదానిని ప్రారంభించియున్న సంగతి అందరికిని తెలిసినదే. దాని కిప్పుడు దేశమంతటకు విరాళములు వసూలు అగుచున్నవి. మన రాష్ట్రములో హిందువులలో ప్రతిశతి ౪ గురి వంతునను క్షయవ్యాధి పీడితులు ఒక్కరి వంతునను, ముసల్మానులలో గలరని ప్రస్తుతము లభించు లెక్కలవలన తేలుచున్నది. ఇప్పుడు మన రాష్ట్రములో జనన మరణముల లెక్కలు వ్రాయుపద్ధతి సంపూర్ణముగ సంతృప్తికరమైనది కాదని వైద్యశాఖాధ్యక్షుల వారు ఇంతకాలము వరకు ప్రకటించబడిన ప్రతి నివేదికలోను చెప్పియున్నారు. కనుక వాస్తవముగా మన రాష్ట్రమందు క్షయరోగ, బాధితుల సంఖ్య ఇంకను ఎక్కువగనే యుండవచ్చును. ఇట్లు అనుమానించుటకు ఇంకొక ఆధారమేమనిన, సాధారణముగ ఘోషారాష్ట్రమందలి తప్పత్రేలకు పోవువారలలో క్షయ స్త్రీలలోకంటె పురుషులలోనే ఎక్కువగ కనిపించుచున్నది. ఎట్లైననేమి, క్షయపీడితుల సంఖ్య మన రాష్ట్రమందు, సంపూర్ణముగ లెక్కలు తేలినచో, ప్రతిశతి హిందువులలో ఒక్కరికంటెను, ముసల్మానులలో ౪ గురికంటెను మించియేయుండ గలదే గాని తక్కువ యుండజాలదు.

క్షయవ్యాధి నివారణవిషయమై తగు శ్రద్ధవహించనిచో నవనాగరికతచే ఏర్పడియున్న పరిస్థితుల మధ్య అంటువ్యాధులలో జేరినట్టి నీక్షయవ్యాధి అడ్డులేకుండ వ్యాపించుచు పోగలదు. ఇది దృష్టిలోనుంచుకొని మన ప్రభుత్వవైద్యశాఖవారు, ఇదివరకే ఈవ్యాధి నివారణకై కొంత ప్రత్యేక శ్రద్ధవహించియే యున్నారు. ఇట్టి క్షయ వ్యాధి చికిత్సకై గాంధీ హాస్పిటలులలోను, డిస్పెన్సరీలలోను ఏర్పాటు చేయబడుటయే గాక, రెండు క్లినికులును, ఐసొలేషన్ హాస్పిటలులో క్షయకై ఒక ప్రత్యేకభాగమును ఏర్పడియున్నవి. ఇదిగాక డబీర్పురములో తాత్కాలిక భవనమందు ఒక క్లినికును, ఉస్మానియా హాస్పిటలులో ఒకక్లినికును ఏర్పాటు చేసియున్నారు. కాని రాష్ట్రమంతట క్షయవ్యాధి నరికట్టుటకై చేయవలసిన ఏర్పాట్లలో ఇవి ఒక లెక్కలోనివి కావు.

ఇటీవల రెండు మూడేండ్ల క్రిందటినుండి మన రాష్ట్రమందు ప్రజాభిప్రాయమునుబట్టి ఉన్నంతవరకు దాని దృష్టి కొంత ప్రత్యేకముగా క్షయవ్యాధి నివారణపు ఏర్పాట్ల అసమగ్రతవైపు ప్రసరించినది. ప్రభుత్వమువారు గూడ నూతన క్రొత్తయేర్పాట్లను గూర్చి శ్రద్ధ వహించ సాగిరి. ప్రభుత్వ శ్రేణియని రజతోత్సవనిధి వ్యయపద్ధతినిగూర్చిన ప్రశ్న వచ్చినపుడు గూడ క్షయ నివారణపు ఏర్పాట్ల ప్రశ్న ప్రాముఖ్యతకు వచ్చెను. ఇప్పుడు డబీర్పురములో భవన నిర్మాణము పూర్తికావచ్చుచున్నది. లింగంపల్లివద్ద ఒక ప్రత్యేకమైన క్షయ వైద్యశాలయే స్థాపింపబడుచున్నది. అనంతగిరిలో దీర్ఘ క్షయరోగుల నారోగ్యవంతుల జేయుటకై ఒక ఆరోగ్యాశ్రమము స్థాపించబడనున్నది. ఇంతటితో గూడ రాష్ట్రములో క్షయ నివారణకై చేయవలసిన ఏర్పాట్లు చాలగలవని ప్రభుత్వమువారు సంతృప్తివహించుటలేదను విషయము గమనించ దగినది. క్రమ క్రమముగా (బహుశా ధనము లభింపకపోలదియని తలచెదము) రాష్ట్రమంతటను పట్టణములలోనేగాక గ్రామములందును క్షయ నివారణ ఏర్పాట్లు గావించబడ గలవని ప్రభుత్వమువారు ఒకవిధముగ మాట ఇచ్చుచున్నారు.

ఈ విషయమై గావించబడిన ప్రకటనలో గమనించదగిన ముఖ్యతమ విషయమేమనిన క్షయవ్యాధి నివారణ ప్రణాళికకొక అంగముగ "సంరక్షణాసంఘము"లనునవి ఏర్పాటుచేయ దలచినారు. క్షయవ్యాధి మొండివ్యాధియని మొదటనే చెప్పియుంటిమి. అందులోను అపరిమితముగా పీడించి వేధించుకొనితిను వ్యాధిఇది. ఇది దరిద్ర కుటుంబములకు తట్టుకొన సాధ్యముకానిది. ఈవ్యాధి చికిత్సకై చేయవలసిన వ్యయమునటుంచి వ్యాధి దీర్ఘకాలమునకుగాని సంపూర్ణముగ నయము కానిదగుటచేత దరిద్ర కుటుంబములలో వైద్యవ్యయము వేధించవచ్చును. ఇట్టిస్థితిలో దరిద్రుల విషయమున క్షయ నివారణసమస్య గొప్ప ఆర్థిక సమస్యయగుచున్నది. కాబట్టి వైద్యచికిత్సల ఏర్పాట్లను ప్రభుత్వమువారు గావించిన పిమ్మటకూడా ధర్మాత్ములెవరైన ధన సహాయము చేసిననేగాని దరిద్రులు ప్రభుత్వవైద్యశాలల వలన లాభమును పొందజాలరు. కనుక ఇపుడేర్పరచదలచిన సంరక్షణసంఘములిట్టి విషయములలో శ్రద్ధవహించునని చెప్పబడుటచే ప్రభుత్వమువారు చేయు చికిత్సా సౌకర్యముల విజయమంతయుగూడ తుదకు ఈసంఘముల విజయముపైనను, తద్వారా దరిద్రక్షయరోగుల నిశ్చింతపైనను ఆధారపడియుండును. రాష్ట్రమంతటను ఇట్టి ధర్మాత్ముల సంఘము లేర్పడి విజయము పొందుచో, ఇప్పుడే గొప్పపాశ్చాత్య వైద్యపద్ధతులపై గాకున్నను, రాష్ట్రమందు మంచి ఆరోగ్యవసతులుగల చోట్లను కొన్నిటిని నిర్ణయించుకొని ఆ ప్రదేశములయందు మంచి దేశీయ పద్ధతులపైనకూడ క్షయచికిత్సను జయప్రదముగ సాగించ వచ్చును.

పశువుల ప్రదర్శనము

హైదరాబాదు(దక్కను)

ఏప్రిలు ౨౩.

ఏప్రిలు ౨౨వ తేదినాడు హైదరాబాదు జీవకారుణ్యసంఘమువారు గోపాలమహలులో ఏర్పాటుచేసిన పశుప్రదర్శనము జయప్రదముగా జరిగెను. జట్కావాలాలును, టాంగావాలాలును, బండ్లవారలును, గొల్లలును, గుఱ్ఱములను, ఆవులను, బఱ్ఱెలను, ఎద్దులను, మేకలను, గాడిదలను, మేకలను ప్రదర్శనములో పెట్టిరి. అవిమంచి స్థితిలోనుండెను. సంఘముయొక్క ఉపపోషకులగు నవాబ్ సర్ అఖీల్ జంగ్ బహదర్ గారు మంచిజంతువులను తెచ్చినవారలకు క్రిందిబహుమతులను పంచిపెట్టిరి.

నగదు బహుమతులు మొ౹ ౨౫౦లు, ఒక్కొక్కటి ౨ తులముల బరువుగల వెండికిన్నెలు, ఒక్కొక్కటి ౧౦౫ తులములుగల ౧౨ వెండి ముగ్గులు.

పశు ప్రదర్శనమునకై విరాళములిచ్చినవారలకు కృతజ్ఞతలు సంఘముచే తెలుపబడినవి.

ప్రభుత్వోద్యోగములు

రావి: నారాయణరెడ్డి

ప్రభుత్వోద్యోగముల సమస్య, హైద్రాబాదునందు దినదినము ప్రాముఖ్యత వహించుచున్నది.

ప్రస్తుత రాజకీయవిధానమందు మహమ్మదీయులకు అత్యధిక సంఖ్యలో ఉన్నతోద్యోగములు హస్తగతమై యున్నందున, హిందువులు సహజమైన కోరికతో వానిలో కొంతభాగము జనసంఖ్యలో వారిస్థానమునుబట్టి తమకుగూడా లభింపవలయునని కోరుచున్నారు. హిందువులకును, మహమ్మదీయులకును ప్రత్యేకించిన సంఘములు ఈసమస్యగురించి వాగ్వివాదములు స్థానికపత్రిలయందు జరుపుచున్నవి. ఈవాగ్వివాదముల కారణముగా రాష్ట్రమునందలి వాతావరణము రాజకీయ దృష్టి తప్పవిధముగా కేంద్రీకరింప బడుచున్నది.

రాష్ట్రపు హిందువులు ఉద్యోగములను కోరుట ప్రస్తుతమందు ప్రభుత్వవిధానముయొక్క ప్రతీకారము అర్హతగల హిందువుల కెందరికో వివిధశాఖలందు ఉద్యోగములు లభించక వారికంటె తక్కువయోగ్యులగు మహమ్మదీయులకు లభించుచుండుటయే ఈప్రతీకారమునకు కారణమైనది. హిందువులయందు ఉద్యోగముల విషయమై అసంతృప్తి ప్రబలియుండుట వివిధ ప్రభుత్వశాఖల ఉన్నతోద్యోగులును, ప్రభుత్వ విధానమును కారణము.

ప్రస్తుతమందు రాజకీయ విధానమునందు ఉద్యోగములు, వ్యక్తులస్వార్థపరత్వమును సంపూర్తించుచున్నవేగాని జనసామాన్యముయొక్కసేవ ఉద్దేశముగాలేదు. దురదృష్టవశాత్తున ప్రపంచములో నెక్కడనులేనట్టి తక్కువజీతములు ఉన్నతోద్యోగులకు భారతదేశమునందొసగబడుచున్నవి. బ్రిటిషు ప్రభుత్వమువారి ఇట్టివిధానమునే మనవారు అనుకరించిరి. ప్రజలు నిరుపేదలై, క్షుద్బాధచే బాధపడుచున్నప్పటికిని, వర్షములేక పైరుపంటలు లేక దేశము క్షామపూరితమై పోవుచున్నప్పటికిని, మన ఉన్నతోద్యోగుల దృష్టి తమ వేతనములపైననే యుండును గాని, సామాన్య కృషికులపై ప్రసరింపదు. ఈ పరిపాలనావిధానము ఇంగ్లాండునందు (Top heavy administration) యని యందురు. ప్రస్తుత విధానమునందు ఉద్యోగము వాంఛించువారు స్వలాభముకొరకే అటులోనరించెదరు గాని పబ్లికు సేవయే ఉద్దేశముగాదని నేను ఘంటాపథముగ చెప్పగలను. ఈ ఉద్యోగములను కోరువారు మహమ్మదీయులైనను హిందువులైనను సరియే.

హైదరాబాదు వాస్తవ్యులు తాము అఖిలభారత దేశమునందొకభాగముగా మరచిపోవుట సహజమైపోయినది. కొంచెము దూరదృష్టితో జూచిన, మనసమస్యలు అఖిలభారత సమస్యలతో వేరుగాజాలవు. మనమెంత నిద్రావస్థయందున్నప్పటికి, అఖిలభారత భావతరంగములు మనదేశముపై ప్రవహించుచు, మనయందు పరివర్తన గలిగించుచునేయున్నవి. ప్రభుత్వోద్యోగముల సమస్యగూడా నటువంటిదే.

ఉద్యోగముల ఉద్దేశము ప్రజలసేవయేగాని స్వార్థమునకై యుండగూడదు. ఇండియన్ నేషనల్ కాంగ్రెసు దీని విషయమున, ఆదర్శమును కార్యరూపమున బెట్టుచున్నది. ౫౦౦ రూపాయలకంటె ఏఉద్యోగియును ఎక్కువగా బడయగూడదను ఆదర్శమును తీర్మానించినప్పుడు, కొందరు స్వార్థపరులీవిషయముపై పరిహాసము గావించిరి కాని కాంగ్రెసు తన ఆదర్శమును ఆచరణయందుంచి, దేశమునకు మహోన్నతమగు ఉపకారము జేసినది. ప్రస్తుతము కాంగ్రెసు అధికారమునందుండు ఏడు రాష్ట్రములందలి, కాంగ్రెసుమంత్రులు, ఇంతకుముందు వేలకువేల విలువగల ఉద్యోగములను, ౫౦౦ రూపాయల వేతనములు గైకొనియే జయప్రదముగా నడుపుచున్నారు. వారి క్రింది ఉద్యోగులకుగూడా ఆదేవిధముగ జీతములు తగ్గించవలెకాని అట్లు గావింపకపోవుట, ప్రస్తుత రాజకీయవిధానము తప్పేకాని వేరొకటికాదు.

హైదరాబాదు పరిపాలనా విధానము, (Top heavy)గ నున్నదని అందరును ఒప్పుకొనకతప్పదు. హైదరాబాదురాష్ట్రపు రైతు, అతిదరిద్రుడు. ఈతని కష్టార్జితము ప్రస్తుతముకొందరు ఉన్నతోద్యోగులు తమవేతనముల రూపముగా అనుభవించుచున్నారు. ఈ అనుభవించువారలలో ఎక్కువ సంఖ్యగలవారు మహమ్మదీయులు- రైతుయొక్క కష్టార్జితము మహమ్మదీయులొక్కరే అనుభవించుచున్నారు. కావున దానిలో మా జనసంఖ్య ప్రకారము మాకుగూడా సరియగుభాగము లభించవలయునని హిందువులలో కొందరు కోరుచున్నారు. దీర్ఘముగా నాలోచించితే, ఈవిషయమింతే కాని వేరుగాదు. ఉద్యోగులు మహమ్మదీయులైనప్పటికిని, హిందువులైనప్పటికిని- రైతుస్థితి మాత్రము ఉన్నదున్నట్లేయుండును.

ప్రభుత్వోద్యోగములు, ఎక్కువగా యోగ్యతతో సంబంధించినవిగావున, దీనియందు మతవిభాగములకు స్థానములేదు. ఎవరికి పరిపాలనాయోగ్యతగలదో వారికి ఉద్యోగము లభించవలయును. జనసంఖ్యనుబట్టి ఉద్యోగములు లభించవలయునని వాంఛించుట తప్ప ఏరాజకీయ విధానము, ఇట్టిస్వార్థములగు ఉద్యోగములకు అవకాశ మొసంగుచున్నదో, దానియందు మార్పులకొరకై ప్రయత్నించుట మేలగునుగాని ఉద్యోగముల గైకొనుటయే ఆదర్శముగా బెట్టుకొని ఉద్యమమునడిపించుట, స్వార్థమునకు సంఘమునందు స్థిరత్వము కలిగించుటయేయగును ప్రస్తుతము హైద్రాబాదునందుండు పరిపాలనాపద్ధతి మారిననేగాని కార్మికులకును, రైతులకును మేలు లభింపదు. హిందువులు ఉద్యోగములుకోరుట తప్పని నాయభిప్రాయము గాదు. కాని ప్రస్తుతపరిస్థితులందు దానినేలక్ష్యముగా బెట్టుకొని, పై ఆదర్శము అను వదలుట దేశక్షేమమునకు కారణముగాదని నా యభిప్రాయము. ప్రభుత్వమువారు గవర్నమెంటు పత్రిక పాతమునకు ప్రతీకారముగా హిందువుల యందీఉద్యమము వ్యాపించినదిగాని దీనికింతకంటె ఎక్కువగా ప్రాముఖ్యత లేదు.

ఏయుద్యోగికైనను ౫౦౦కంటె నెక్కువగా ముందురాబోవు రాజకీయవిధానమునందు లభింపగూడదు. ఉద్యోగమునకు యోగ్యతయే ముఖ్యముగాని మతము, జనసంఖ్య ముఖ్యముగాదని గమనింపవలయును. రాజకీయ విధానము మారిననేగాని, దేశపరిస్థితులు చక్కబడవని గ్రహించి, తత్ప్రయత్నమునకు గడంగవలయును.

గొప్పవేలము.

ఆర్కిపాలు, ముస్తఫాబాజారు మొహసీనుల్ ముల్కు కోఠి. ఆబిదురోడు.

శుక్రవారము శనివారము చ ౨౯, ౩౦ ఖుర్దాదు ౧౩౪౭ఫ సరియగు ౨౮, ౨౯ సఫరు ౧౩౫౭- హిజ్రి రెండురోజులు ప్రతిరోజు వుదయము ౧౦ ఘంటలనుండి ఒక శ్రీమంతుని, మరి యితరుల విలువగల అందమైనఫరనీచరు యితరసామానులు వేలంవేయబడును. వివరములు వుర్దు యింగ్లీషు ప్రకటనల ద్వారా తెలుపనైనది.

మహమ్మదు అబ్దుల్ అజీజుఖాన్ ఆక్షనర్.

టెలిఫోను నెం ౭౨౨

సంయుక్తరాష్ట్ర శాసన సభా సభ్యులకు నెల జీతములు

లఖ్నో. ఏప్రిలు ౨౫.

సంయుక్తరాష్ట్రపు శాసన సభయగు అసెంబ్లీవారు అసెంబ్లీసభ్యులకు నెలకు రూ౹ ౭౫ల జీతమున్ను శాసనసభలో పని జరుగుచున్నపుడు రోజుకొకి రూ౹ల అలవెన్సును, ఇంటర్ తరగతి రెండుఛార్జీలు ఇచ్చుట కేర్పాటుచేయు ఒక శాసనమును ఆమోదించిరి. ప్రతికూల పక్షమువారు మంత్రులకు ప్రయాణము విషయములో ఎట్టి హక్కులుగలవో అట్టిహక్కులే సభ్యులకుగూడ నుండవలెనని వాదించిరి. ఈవాద్యనలో కొందరు వ్యక్తిదూషణలలో గూడ దిగిరి. తుత్తమువిూద శాసనమునకు అనుకూలముగ ౧౧౦ ఓట్లును, ప్రతికూలముగ ౨౯ ఓట్లును వచ్చెను.

శ్రీ విరాట్రాయాంధ్ర భాషా నిలయము

నిజాం రాష్ట్ర గ్రంథాలయసంఘ కార్యదర్శిగారి అభిప్రాయము

నిజాంరాష్ట్రాంధ్ర గ్రంథాలయసంఘ కార్యదర్శిగారిట్లు వ్రాయుచున్నారు —

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి గ్రామమునందలి "శ్రీ విరాట్రాయాంధ్ర భాషానిలయము" యొక్క ౧౩౪౭ ఫసలీ వార్షిక నివేదికను అందుకొన్నాము. గ్రంథాలయము ౧౩౧౩ సంలో స్థాపించబడి ఎనిమిది సంవత్సరములు పని చేసి చరమించినది. తిరిగి ఈ గ్రంథాలయము ౧౩౪౪ ఫసలీలో స్థానికయువకుల ప్రయత్నమువలన ఉద్ధరింపబడెను.

గ్రంథాలయములో ౫౦౧ గ్రంథములు గలవు. నివేదిక సంవత్సరములో ౧౦ పుస్తకములు మాత్రము చేర్పబడెను. ఆదాయము రు ౭౩-౧౩-౦ వ్యయము, రు ౬-౫-౧-౨-౫ గ్రంథాలయమునకనుబంధముగ పఠన మందిరముగలదు. ఆంధ్రపత్రిక, గోల్కొండ, కృష్ణాపత్రిక, ప్రజామిత్ర, రయ్యతు, గృహలక్ష్మి మున్నగు పత్రికలును కొంచెములు నిలయమునకు వచ్చుచున్నవి. గ్రంథాలయ సభ్యులు ౧౧ మాత్రమే యుండుటవలన అభ్యర్థ్యమును పెంపొందించుటలో కార్యనిర్వాహకులు చేయవలసినది విశేషముగా ఉన్నట్లు తెలుచున్నది. గ్రామ పరిసరముల కనుకూలముగ పండా మొత్తమును తప్పకగా యుంచుట మేలు. రైతులు మున్నగువారికి గ్రంథాలయము ఉపయోగించునట్లు కార్యక్రమమేర్పరిచి వారివద్దనుండి సంవత్సరమునకొకమారు ధనరూపమునగాక ధాన్యరూపమున చందాపుచ్చుకొను పద్ధతి అమలులో పెట్టి చూచుట మేలు.

గ్రంథాలయమునకు స్వంత భవనముండుట ప్రశంసనీయము. భవనము శిథిలావస్థలో నుండుటచే తిరిగి నిర్మించుటకు యత్నములు చేయుచున్నారని కార్యదర్శిగారు వ్రాయుచున్నారు. స్థానికులగు ధనికులును ఖమ్మం వర్తకసంఘమువారును ఈ పురాతన భాషానిలయమునకు ధనసహాయము చేసి తమ భాషాభిమానమును ప్రకటించగలరు. గ్రంథాలయమునకు ఇంకను ఎక్కువ గ్రంథములు చేర్చవలసిన అవసరత గలదు. కార్యనిర్వాహక వర్గమువారు విశేషోత్సాహముతో పనిచేసి వీలైనంతవరకు తమ గ్రామములోనే తమకు అధిక సహాయము దొరుకునట్లు యత్నింతురని విశ్వసించుచున్నాము. శ్రీ విరాట్రాయాంధ్ర భాషానిలయ కార్యనిర్వాహక వర్గమువారిని అభినందించుచున్నాము.

The only Leading National *Bi-weekly* of the Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume **12** **Hyderabad-Dn.** **Thursday 28 April 1938** *Number* **99**

"సర్వము దైవాధీనము" సుభావ మంత్ర మొందుటయే

వ్యవసాయకునికి ఆర్థిక మోక్షము

నిజాంరాష్ట్రములో వ్యవసాయకుల

మొత్తము ఋణము ౬౪ కోట్లు

ప్రభుత్వమువారు వ్యవసాయకుని ఋణభారమునుండి విముక్తిపరచుటకు ఋణపరిష్కార సంఘముల స్థాపించుటకు, వడ్డీరేటు నిర్ణయించుటకు పూనుకొనుట

గ్రామసంఘములు సహకారసిద్ధాంతముల ననుసరించి కర్తవ్యములు నిర్వహించిన వ్యవసాయకులకు ఆర్థిక మోక్షము సిద్ధించును

రాష్ట్రమందు వ్యవసాయకుల ఋణభారము విచారించుటకు ప్రభుత్వమువారిచే ప్రత్యేకముగా నియమింపబడిన యస్. యం. బరూచాగారు రాష్ట్రమందు మొత్తం వ్యవసాయకుల ఋణము ౬౪ కోట్ల ౨౫ లక్షలు న్నటుల విచారణానంతరము నివేదికవలన తెలియపరచిరి.

ప్రభుత్వమువారు వ్యవసాయకులను ఋణభారమునుండి తప్పించుటకు రాష్ట్రమునందు ఋణపరిష్కారసంఘముల స్థాపించుట, ఋణ[illegible] తల శాసన నిర్మాణము, వడ్డీరేటు నిర్ణయశాసనము, వ్యవసాయకుల దివాలా శాసనము, గ్రామములందు వివిధోద్దేశ్యముల సహకారసంఘముల స్థాపనకు నిశ్చయించిరి.

ఈపరిస్థితులలో పై శాసనములద్వారా, అర్జినెన్సులద్వారా వ్యవసాయకులను ఋణభారమునుండి తగ్గించుటకు నిశ్చయించి మరియు శాసనములను శాసనసభద్వారా నిర్ణయించుటకు నిశ్చయించిరి.

హైదరాబాదు ఏప్రిలు ౨౦

నేడు ప్రభుత్వప్రకటనశాఖనుండి వ్యవసాయకుల ఋణభార నివారణకై ప్రభుత్వమువారు తలపెట్టినచర్యలను తెలుపు ఒక దీర్ఘమైన కమ్యూనిక్కు వెడలినది. అందు మొదట ౧౯౨౯—౩౦లోని ఆర్థికదుస్థితికిముందు రైతుల ఆర్థికస్థితిని బాగుపరచు నుద్దేశ్యముతో గైకొనబడిన సహకార ఋణప్రదానోద్యమము గ్రామ పునర్నిర్మాణకార్యము, మితిమీరినవడ్డీని నిరోధించు దస్తూరుల్ అమలు— వీటినిగూర్చి రెండుమూడుమాటలు చెప్పబడినవి. అందు ఋణప్రదానోద్యమమును సంస్కరించుటకు మార్గములను సూచించుటకై ఒక ఉపసంఘము నియోగించబడినట్లు తెలుపబడినది. సహకారోద్యమములో ప్రాణముపోయుటకై సూచింపబడిన అనేకపద్ధతులను ప్రభుత్వమువారాలోచించుచున్నారని చెప్పబడినది.

అంత ఇటీవల వ్యవసాయకుల ఋణభారమునుగూర్చి పరిశీలించిన స్పెషల్ ఆఫీసరుగారగు యస్. యం. బరూచా గారు పంపిన నివేదికను గూర్చి ఇట్లు చెప్పబడినది

"ఇప్పుడు మ. ఘ. వ. నిజాంగారి రాష్ట్రములో వ్యవసాయకుల ఋణభారమునుగూర్చిన నివేదిక ముద్రితమై ప్రకటనకు విడుదలచేయబడినది. దానినిచూచినచో: ఈరాష్ట్రము మొత్తము మీద అంతకలిసి అప్పు సుమారు ౬౪ కోట్ల ౨౫ లక్షల రూపాయలున్నట్లు. అంచనావేయను భూమి అతివేగముగా వ్యవసాయకుల చేతులలోనుండి వడ్డీవ్యాపారసుల చేతులలోనికి పోవుచున్నట్లు ఆనివేదికనుబట్టియే తెలియుగలదు. నివేదికనుబట్టి తెలియు ముఖ్యవిషయము లేమనిన, ఈరాష్ట్రములో వ్యవసాయకుల ఋణభారము ఎక్కువగానున్నది, వ్యవసాయకుడు దివాలాతీయవలెను కారణము భూమియొక్క ప్రస్తుతపువిలువనుబట్టి చూచినచో అతని భూమివిలువ అతని ఋణభారముకంటె అయిదారింతలు హెచ్చుగానున్నది. ఋణభారమును తగ్గించుటకు తీసికొనిన ఏర్పాట్లు చేయబడినచో వ్యవసాయకుడు ఈఋణమును తనభూమినుండి వచ్చుబడియందులో మిగిలినదాని నుండి తీర్చగలిగి యుండవలెను."

వ్యవసాయకుల ఋణ నివారణ చర్యలు

హైదరాబాదు ఋణభార నివారణ నివేదికలో వ్యవసాయకుల ఋణభార నివారణకై సూచింపబడిన ముఖ్యపద్ధతులేవనగా, భూమి ఎక్కువ పరహస్తగతము కాకుండా అపుట, పరస్పరసమాధానపద్ధతిచే బాకీ మొత్తమును తగ్గించుట అప్పునకు జప్తుకై భూమి గిర్విబ్యాంకుల నుపెట్టుట, సహకారవిధాన విధానము గ్రామపంచాయతులు, శాసనముచే వడ్డీవ్యాపారమును [illegible]ధించుట, చిన్నచిన్న భూమి ఖండములను ఏకొందముగా కలుపుటకై యున్నది. పోయిన ఆయిదారేండ్లలో ప్రభుత్వమువారు రాష్ట్రమంతటను విస్తరింపు వడ్డీవిధానము నాపుటకై ఒక అవసరశాసనమును, భూమి అన్యాక్రాంతము కాకుండ నివారించుటకై ఒక అవసరశాసనమును (ఇదింతవరకు ఉస్మానాబాదు ఔరంగాబాదు అను రెండు జిల్లాలలో మాత్రమే అమలుచేయబడియున్నది.) అమలుపరచియున్నారు. ఇప్పుడు వ్యవసాయకుని క్షేమవృద్ధితో ఇంకను సంబంధించినదియున్నది, ఇప్పుడు మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు తలపెట్టియున్న చర్యలు కొన్ని రాష్ట్రములలోని చర్యలకంటె తక్కువ కఠినమైనవి. అవి వడ్డీవ్యాపారము చేయువారలయొక్క ఆస్తులను తొలగించునట్టివిగాక, వారిక్షేమమునకు ప్రతికూలమైనటివి గావు. నిజముగా ఈచర్యలు వడ్డీవ్యాపారము చేయువారల క్షేమము కోరి కూడ గైకొనబడుచున్నవి. ఎట్లన వ్యవసాయకుని క్షేమ బాగుపరచుటకై గైకొను చర్యలచే సుదీర్ఘ వడ్డీవ్యాపారము చేయువాడుకూడ లాభము పొందగలడు."

వ్యవసాయకుల ఋణభారము తగ్గించుటకై ప్రభుత్వమువారు అవలంబించదలచిన చర్యలను గూర్చి కమ్యూనిక్కులో తెలుపుచు, ఉస్మానాబాదు ఔరంగాబాదులలో భూమిని అన్యాక్రాంతముగాకుండ నిరోధించుదస్తూరుల్ అమల్ ప్రయోజనకరమైనదని ఒప్పుకొని, ప్రభుత్వమువారు ముందుగా దస్తూరుల్ అమల్ను [illegible] చేయవలసినట్లు చెప్పబడినది [illegible] అమలులో కొన్ని కఠినములు [illegible] కమ్యూనిక్కులో [illegible] "దస్తూరుల్ అమలులో కొన్ని చిన్నమార్పులను చేయుటయేగాక రెండు ముఖ్యమైన మార్పులను చేయుటకు ఈ-వకాశము వినియోగించుకొనబడినది. వ్యవసాయకుల భూమి శాశ్వతముగా వ్యవసాయము చేయనివారలకు చేరనుంచి చేసి, ప్రభుత్వమువారు ఈ శాసన రక్షణను క్రింద జేయకొనియున్న వడ్డీ వ్యాపారస్థులకు వ్యవసాయకులే తమ వ్యవసాయవృత్తియే చేయు దరిద్ర వ్యవసాయకులభూమిని ఆక్రమించకుండ చేయుటకు ఎట్టి ఏర్పాటుగాని చేయలేదు అను ఆక్షేపణలు వచ్చినవి. తమ ఉపయోగమునకు సరిపోగా ఎక్కువగా భూమియుండు గొప్ప భూస్వాములను అట్టిభూమిని వ్యవసాయకులు కానివారికి అమ్మనిచ్చుటలేదని రెండవయాక్షేప. కారణము దరిద్రవ్యవసాయకుల భూములను తీసికొననిచ్చుటచే, ఒకవైపు చిన్న వ్యవసాయకులు క్రమక్రమముగా తమఆస్తిని కోల్పోవుదురు. ఇంకొకవైపు తమభూములను బాగుచేసికొనుటకో లేక, ఇతరకార్యములకో డబ్బు కావలసిన పెద్ద భూస్వాములకు ఇట్టినిషేధము వలన డబ్బు దొరకుటకు కష్టమగును. ఈరెండు చిక్కులనుగూడ విచారణపై నిజమగనున్నట్లు తెలిసినది అందుకు వాటినితొలగించుటకై ఈశాసనముక్రింద రక్షణము పొందువారలలో భూమి అన్యాక్రాంతము గాకుండ జేయుటకు ఒకపెద్ద మొత్తప్రహస్తము, ఇంకొక చిన్న మొత్తము హద్దును సవరించబడిన దస్తూరుల్ అమలులో ఏర్పాటుచేయబడినవి. ఇకముందు రక్షణ పొందువారలలో ఎవరుగాని తన ఆధీనములో సంవత్సరమునకు కనీసము రూ ౩౦ల పన్నునైనను చెల్లించవలసియుండు భూమిని శాశ్వతముగా ఉంచుకొనక ముందు తనభూమిని తన వ్యవసాయవృత్తిలోనివాని కొరకైగాని లేక వర్గమునకుగాని ఇచ్చివేయుటకు వీలులేదు. ఈకనీసపు భూప్రమాణమును అతడు అవ్వల్ తాలూకాదారుగారి అనుమతిలేని ఇతరుల వశముచేయ వీలులేదు. రెండవచిక్కు తొలగించుటకై రూ ౫౦౦ లవరకు పన్ను చెల్లించు భూముల మట్టుకుమాత్రమే ఈ అన్యాక్రాంత నిషేధము వర్తించునట్లు చేయబడును, అంతకుపైబడి ఈ దస్తూరుల్ అమల్ రక్షణము కొందు ఎవరిక్రింద గాని భూమియున్నచో ఆభూమి యంతయు సాధారణ శాసనముక్రింగ ఇదివరవలెనే నిరాటంకముగ అన్యాక్రాంతము చేయబడవచ్చును, అట్టి యస్టేటుల యజమానులు, వారలభూమి రూ ౫౦౦ లకంటె తక్కువగానిపన్ను చెల్లించునదిగ నున్నంతకాలము ప్రస్తుతపు దస్తూరుల్ అమల్ క్రింద రక్షణము పొందనివారలుగ పరిగణించబడుదురు."

తర్వాత ప్రభుత్వమువారు గైకొనదలచిన ఇతరచర్య లిట్లు తేలుపబడినవి.

"వ్యవసాయకుల భూమిని రక్షించిన తర్వాత మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు ప్రవేశపెట్టబోవు క్రొత్తఏర్పాటు జిల్లాలలో ఋణపరిష్కారసంఘము (డెడ్ కన్సిలియేషన్ బోర్డు) ను స్థాపించుట యున్నది. ఈ ఋణపరిష్కారము అనగా పూర్వమునుండియు పేరుకొనియున్న వడ్డీని తగ్గించుట—శాసన నిర్బంధముచేగాక ఉభయపక్షముల స్వేచ్ఛపై అప్పిచ్చినవానియొక్కయు పుచ్చుకొనిన వానియొక్కయు పరస్పరాంగీకారముపై, అప్పిచ్చిన వారలును, వ్యవసాయకులును సభ్యులుగను, ఒక గజెటెడు ప్రభుత్వాధికారి అధ్యక్షుడుగను గల పంచాయతు సంఘముయొక్క సహాయముతో జరుగును. ఏపక్షమువారుగాని కోర్టుఫీజు చెల్లించవలసిన అవసరముండదు. వాదనలకు వకీళ్లను పెట్టుకొన వీలులేదు. ఋణపరిష్కార సంఘముల ప్రధానకార్యము ఋణదాతలకును ఋణగ్రహీతలకును మధ్య భూమినుండి లభించుపంటలో మిగులునని అంచనావేయబడిన భాగములో [illegible] మొదలుకొని ౨౦ సంవత్సరముల వాయిదాలలో అప్పులనుతీర్చుటకు అంగీకారము కుదుర్చుటయై యున్నది.

"ఈ చర్యలేగాక, ప్రభుత్వమువారు వడ్డీవ్యాపారులను రిజిస్టరు చేయుటకును వారలకు లైసెన్సుల నిచ్చుటకును ఇకముందు వడ్డీరేట్లను తగ్గించుటకును ఒకశాసనమును ప్రవేశపెట్టుచున్నారు మరియు దివాలాతీసిన వ్యవసాయకునిచే ఋణభారమును పూర్తిగాతొలగించి, ఇకముందు అతనిని బాధించకుండుటకై ఒక చిన్న శాసనమును ప్రభుత్వమువారు చేయదలచియున్నారు.

"విద్యావ్యాప్తిచే వ్యవసాయకుడు తనక్షేమము తాను సంరక్షించుకొను స్థితికివచ్చి తన [illegible]కమించి అప్పుచేయు [illegible] ఇప్పుడుండు "సర్వము దైవాధీనము" అను భావమును వదలివేసినప్పుడే వ్యవసాయకుని ఆర్థికమోక్షము సిద్ధించగలదు. గ్రామములో వడ్డీ వ్యాపారము [illegible] సహకార సంఘములలో చేర్చుటచేసి, అవి అనుభవము [illegible] సహకారోద్యమములో [illegible] పెట్టుబడి [illegible] వ్యాపారమైన వడ్డీ పొందుటకును, గ్రామసంఘము లతిమంచి సహకార సిద్ధాంతములపై నడిపించుటకును ఆవకాశము కలిగించినచో, వ్యవసాయకుని ఆర్థిక మోక్షము ఇంకను వేగముగనే సిద్ధించవచ్చును. కాని మొట్టమొదటి కర్తవ్యమేమనిన, వడ్డీ వ్యాపారస్థులు ఇకముందు నిరాటంకముగా చిరకాలమునుండి వ్యవసాయవృత్తిలో నున్న వారలను అవృత్తినుండి తొలగించకుండ కాపాడుటయైయున్నది. తర్వాత మోసముచేయక నమ్మకముగా వడ్డీ వ్యాపారముచేయువారలు మాత్రమే ఈ గ్రామములలో వడ్డీవ్యాపారము చేయునట్లు చేయవలసియున్నది. ఇందుకై మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు మూడు ఏర్పాటులు చేయుచున్నారు. (౧) ముందుకు శాసనముచే వడ్డీరేట్లను తగ్గించుచున్నారు (౨) శాసనములో ఇంతవరకని చెప్పబడినంత మొత్తము మూలధనముగ నుంచగల సాహుకారులను మాత్రమే వడ్డీవ్యాపారము చేయుదగినవారలనుగ రిజిస్టరుచేసెదరు (3) గ్రామములలో వడ్డీవ్యాపారముచేయుటకు రిజిస్టరుచేయబడిన వారలకుమాత్రమే లైసెన్సుల నిచ్చెదరు. అట్టిశాసనముక్రింద లైసెన్సుపొందు వడ్డీవ్యాపారము చేయువారు తమవద్ద అప్పులు తీసికొనినవారల నుండి ఆ మొత్తములను రాబట్టుకొనుటకు దివానీ న్యాయస్థానములనుండి డిక్రీలను పొందుటకు వీలుకాకుండ పోవును.

"మూడవ ఏర్పాటు ఏమనగా, కొన్నికొన్ని గ్రామముల నొక్కొక్క వర్గముగాచేసి, అట్టి ఒక్కొక్కవర్గమునకొక్క "మల్టిపిల్ పర్పస్ సొసైటి" ని స్థాపించుటయై యున్నది అట్టిసంఘములు నగదు అప్పునిచ్చుటయేగాక, సాధ్యమైనంత మంచిధరలకు వ్యవసాయకుల పంటను అమ్మి వారికి తోడ్పడగలవు ఒకపక్షమునకే అనుకూలమగునట్లు వడ్డీ వ్యాపారము జరుగకుండ చేయుటకు ఇకమీద అప్పిచ్చువానికిని అప్పు తీసికొనువానికిని మధ్యజరుగు వ్యాపారము గ్రామ సంఘముద్వారా జరుగునట్లును, వడ్డీరేటును శాసనముచే విధించునట్లును, అప్పు తీసికొనినవాని ధాన్యమంతయు సరియైన తూకముప్రకారమో కొలతప్రకారమో లెక్కవేయబడి గ్రామ సహకార సంఘముద్వారా అమ్మబడునట్లును ఏర్పాటు చేయుటయొక్కటియే మార్గము. గ్రామములలో ప్రస్తుతమున్న పరిస్థితులలో అప్పిచ్చువానినుండి స్వంతీని [illegible] గ్రామ సహకారసంఘముద్వారా పొందగలిగినచో మేలైనదిగ నుండగలదు ఈరాష్ట్రములో కొన్నిచోట్లనుండి వ్యవసాయపు విక్రయ సంఘములు పనిచేయుచున్నవి. వాటి సంఖ్య నన్నుకొన్ని తెలవరపెట్టుచూవున్న విషయాలు పూర్తిగా కూడాచేసే కేవల అప్పుంపెట్టినంత వ్యాపారా శాస్త్రజ్ఞల శాంతి, సంతృప్తి సంపదమా!

మైసూరు రాజకీయ ఖైదీల నిరశనము

ప్రజా సేవకులపై ప్రభుత్వమువారి నిర్బంధ పరంపరలు

సభలు, ఉపన్యాసములు నిషేధింపబడుట

(గోల్కొండ విలేఖరి)

బెంగుళూరు, ఏప్రిల్ ౨౪.

ప్రభుత్వమువారి నిర్బంధ విధానములవలన జాతీయ పతాక సత్యాగ్రహ సమరసందర్భమున అరెస్టుచేయబడి శిక్షింపబడిన శ్రీ టి. సిద్ధలింగయ్య, కె. టి. భాష్యం, హెచ్. సిద్ధయ్య, ఎం ఎల్. జెయిన్ గారలు మైసూరు సబు జేలులో అధికారులు కేయపరచినందున ౨౧ తేది నుండి నిరశనవ్రత మవలంబించియున్నారు.

ఈవిషయమున అధికారులు విచారించ వారు యేవిషయము తెలుపదలచక మౌనము వహించిరి.

మైసూరు గుంపులోని రాజకీయ ఖైదీలు బెంగుళూరు సెంట్రల్ జేలునకు మార్చబడిరి.

ప్రభుత్వమువారి నిషేధాజ్ఞ యుల్లంఘించిరను నేరముపై ౩మాసముల శిక్ష అనుభవించుచున్న శ్రీ హెచ్. సి. దాసప్పగారు సహితము నిరశనమవలంబించిరి.

ప్రజల మేల్కొలుపు సంఘ (బెంగుళూరు) కార్యదర్శులగు శ్రీ మోనయ్యగారు ప్రజాశాంతికి భంగము కలిగించుచున్నారనియు, సంస్థానప్రజలలో విద్వేషములు, ప్రభుత్వముపై నిరసన భావము కలిగించుచున్నారను నేరముపై మైసూరు ప్రభుత్వమువారు తమ ప్రత్యేకాధికారముల నుపయోగించుచు తక్షణమే అనగా ౨౪ గంటలలో సంస్థానపు హద్దులనుండి వెడలిపోవుట కాజ్ఞాపించిరి.

బెంగుళూరునందు మూడు మాసములవరకే బహిరంగసభయందెట్టి యుపన్యాసమొసగ వీలులేదని జిల్లా మేజస్ట్రేటుగారు ప్రఖ్యాతకాంగ్రెసు కార్యకర్తలగు శ్రీ సీతారామశాస్త్రిగారిపై నిషేధాజ్ఞను ప్రయోగించిరి.

ఆరు మాసములవరకు హసన్ ప్రదేశమునందెట్టి యుపన్యాసము లొసగవీలులేదని జిల్లా మేజస్ట్రేటుగారు మైసూరుస్టేటు కాంగ్రెసు సంఘపు తాత్కాలిక అధ్యక్షులగు శ్రీ హెచ్.బి. గుండప్ప గౌడగారిని నిషేధించినటుల రూఢిగా తెలియుచున్నది.

మైసూరు జిల్లాయందు దేప్రాంతమందైనను రెండు మాసములవరకు మేజస్ట్రేటులగు శ్రీ జి. మెహారరీగారు ఐ.పి.సి.యందలి ౧౪౪ సెక్షన్ ప్రకారము శ్రీ టి.యస్. రాజగోపాల అయ్యంగారు, మహమ్మదు సేటు, హెచ్. కె. వీరన్న గౌడు, వీరకేసరి సీతారామశాస్త్రిగారలు యే సభలయందైనను నుపన్యసింపవీలులేదని నిషేధాజ్ఞల ప్రసాదించిరి.

ఈ నిషేధాజ్ఞల విషయము కాంగ్రెసు కార్యకారిణీసంఘ సమావేశమునందు చర్చింపబడుటకు నిశ్చయింపబడినటుల రూఢిగా తెలియుచున్నది.

హెచ్చుటయనిన ప్రభుత్వమువారికి చాల ముఖ్యము

"కంటనే ఈబాధ నివారణ వ్యవస్థలను ప్రారంభించవలసి వచ్చుటచే, ప్రభుత్వమువారు పైనచెప్పబడిన శాసనములను దస్తూరుల్ అమల్ (రెగులేషన్) గానో లేక అవసరశాసనములు (అర్జినెన్సులు) గానో తాత్కాలికముగ ప్రవేశపెట్టుటకు నిశ్చయించినారు. ఇట్లు చేయుటవలన బ్రిటిషిండియాలోని కొన్ని రాష్ట్రములలో చిన్నవ్యవసాయకుల బాధ నివారణకై చేయబడినట్లే, ఒకవిధమైన మారిటోరియమును (పరిష్కారమునకు ముందు తాత్కాలికపు ఏర్పాట్లును) చేసినట్లగుచున్నది. ఈ రెగులేషను లను రాబోవుసంవత్సరము అంతములోగా శాసనసభచే శాసనముల కేయించవలసినదని ప్రత్యేకాజ్ఞలు పంపబడినవి. ఇట్లు ఈరెగులేషను లు చాల కొద్దికాలము మాత్రమే అమలులో నుండును. ఈకాలములో ఇంకనూ ఎక్కువ అనుభవము సమకూరును. దానివలన శాసనసభలో చర్చలయందు ఎంతో ప్రయోజనము విస్తృతముగ నుండగలదు.

"ఇప్పుడు సవరించబడిన భూమి అన్యాక్రాంత నిషేధ నిబంధనలను, ఇతరములైన ఋణభార నివారకములైన ఏర్పాట్లను అందరును చర్చించవలెనని ప్రభుత్వమువారు కోరుచున్నారు. అందరి అభిప్రాయములును ప్రకటించబడిన తర్వాత, మ. ఘ. వ. ప్రభువుగారి అంగీకారముతో హైదరాబాదు శాసనసభనాడు చక్కగా ఆలోచించి శాసనములు చేయగలరనియు, అందుచే ప్రజలకు శాశ్వతక్షేమము కలుగ గలదనియు, ప్రభుత్వమువారి అభిలాషయై యున్నది."

తిరువేంద్రము, ఏప్రిల్ ౨౬.

ఇదివరకు ప్రభుత్వమువారు బహిరంగసభల గురించి విధించిన నిషేధాజ్ఞ పరిమితి ౨౬ మే ౧౯౩౮ తేదితో అంతమగుచున్నది.

మరల ప్రభుత్వమువారు యానిషేధాజ్ఞను హెచ్చించక తక్షణమే యుపసంహరించుకొనవలెను, ప్రజాభిప్రాయమును గమనించి ప్రజానుకూలముగా పాలించుటకు బూనుకొనుట ప్రశంసార్హము.

అమెరికాలోని పిచ్చివారు

ఉమాకాంతం

నేడు విజ్ఞానంలో, ఐశ్వర్యంలో ప్రపంచమందు అసమానంగా కనిపింపబడుచున్న అమెరికాలో అన్ని అభివృద్ధిగాంచుచున్నట్లు తలతిరిగినవారల, మూర్ఛ రోగాలున్నవారల సంఖ్య హెచ్చుచున్నది. ౧౯౧౦సంవత్సరంలో ప్రతిలక్షమందిలో యీవ్యక్తులు దాదాపుగా ౨౦౪.౨ వున్నా ౧౯౨౨సంవత్సరంలో ౨౪౫.౭, ౧౯౩౪సంవత్సరంలో ౩౧౦.౫, ౧౯౩౬సంవత్సరంలో ౩౫౭.౨ వరకు క్రమంగా పెరిగిందని జెనర్డ్ గారు "కరెంటు హిస్టరీ" పత్రికలో వ్రాయటమేగాక యీఅభివృద్ధి యిలాగే కలుగుతూవుంటే దేశంలో యీ మూర్ఛరోగాల కాపాట్టుకొనియుండునంత సంఖ్యామాత్రమే మిగిలిపోవునని నిర్ణయించారు.

పిచ్చివారలలో అనేక రకాలు వున్నాయి. ఉపచారం సంభవం కానివారు, కరుణతో యింట్లలోనే వైద్యసహాయం గడించుచున్నవారి సంఖ్య యింతఅని నిర్ణయించటానికి వీలులేదు. పిచ్చిఆస్పత్రుల్లో, వైద్యాలయాల్లో చేరుతూవున్న వారిసంఖ్య తక్కువకాలేదు. ప్రతిసంవత్సరం వీరిపై ప్రభుత్వంవారు నూటఅర్బుదము అయిదుకోట్ల రూపాయలు వ్యయపరుస్తూ వున్నారు. యింతేగాదు వీరందరు బాగుంటే యితరుల సంపాదిస్తూవున్నట్లు వీరందరుకలసి ఎవరికివారైనా మొత్తంమీద ౩౩అర్బుదముల రూపాయలు ప్రతిసంవత్సరానికి అనాయాసంగా సంపాదించేవారు. వీరికి యీగతిపట్టినందున స్టేటుకు—రాజ్యానికి—౩౪అర్బుదముల రూపాయల నష్టమొకాటే యేర్పడింది. ఇంతేగాదు; నేరాలకీదీనితో సన్నిహితసంబంధమూంది. యీవిషయం యెంతవరకు నిజమాఅని విచారిస్తే న్యూయార్కు పట్టణంలో జేళ్లలోని హాజీల ౩వందల ఖైదీల్లో ప్రతిశతి ౩౦మందికి మాత్రం మెదడు, బుద్ధి సవ్యంగావున్నట్లు తేలింది.

యువకుల హృదయాలు గండశిలా రాళ్లుగా పరిణమించాయి. ౧౯యేండ్లు నిండకపూర్వమే ప్రతిబాలుడు డాకాయిటుటానికతయారు. లూటీచేయటం, దొమ్మిజేయటం మహా సామాన్య విషయం అనవొచ్చు. ప్రతి ౨౦ సెకండ్లకు ఒక ఆక్సిడెంటు—ఉపద్రవం—జరుగుతూవుంటూవుంది. జేళ్లపై ప్రతివత్సరం లెంకోట్లరూపాయిలు ఖర్చు. యీరోజుల్లో జైళ్లను ఆబాదు చేస్తూవున్న ము. సభావులందరు ఆరోగ్యవంతులుగా స్వతంత్రజీవులుగా వుండివుంటే నిరాఘాటంగా వీరు సంవత్సరానికి కనీసం ౪౨ కోట్లు సంపాదించేవారు

వీరిని అరికట్టటందుకు యేర్పడుతూవున్న పోలీసుఖర్చులు వీరివుపచారానికి, మందులకు, మాకులకు జరుగుతూవున్న వ్యయం, బలహీనుల వలన కర్మాగారాలకి యేర్పడుతూవున్న నష్టం నిరుద్యోగులకి ప్రభుత్వంవారు చేస్తూవున్న సహాయం అన్ని లెక్కపెట్టితే జెర్డుగారి అభిప్రాయానుసారం కొన్నినిర్బుదాలకి మించిపోవాలిసిందే!

ఆదేశంలో యింతపిచ్చి ప్రబలటానికి యేమిటా ప్రబలకారణమని విచారిస్తే పిండిల్లో ప్రతిశతి ౫౦మంది జీవితారంభంలో మంచిఆరోగ్య వంతులుగా వున్నట్లు, ప్రతిశతి ౬౦మంది వంశపరంగా తలిదండ్రులవలన పిచ్చివారిగా యేర్పడినట్లు తేలింది దీనివలన పిచ్చికి కేవలం మెదడుయొక్క దౌర్బల్యమేగాక వంశానుక్రమం వొహటుందని తేలింది దీనికితోడు యిప్పుడు ప్రబలియున్న నాగరకత తాకిం చేస్తూవుందని జెసర్డుగారి దృఢాభిప్రాయం. కోలాహలం దేశంలో కోటానకోట్ల మార్పులు జరుగుతూవున్నాయి. నివాసపరిస్థితు లెప్పటికప్పుడు మారుతూవుండటంచేత జైవికావసరాలు అమితంగా హెచ్చిపోతూవున్నాయి. దీనివలన దరిద్ర కల్లకలిగే ప్రభావం యింతఅని చెప్పటానికి వీల్లేదు. అవసరాల పూర్తి చేయలేకపోవటమే యిసే రోగప్రబల్ని పీల్చివేస్తూవుంది. సామాన్యుడు దీనిని ప్రతిఘటించుట అసంభవమనవచ్చు. దేశంలో నానాటికి నేరాలసంఖ్య పెరిగిపోతూవున్నదంటే జెసర్డుగారి నిర్ణయానుసారం ప్రతివ్యక్తినిజాంటాకుచున్న పాటారు. టెలిఫోను, ఎలక్ట్రిసిటీ మెదడుకు దురారాస్ట్యలకటం నిశ్చయం

చేసుకున్నంతకుడువు మహాజీవా అన్నట్లు యీ వసనాగరకత విత్తిన పైపుదయే యీరూపాన కోయుచున్నదనవచ్చు మనం కేవలం అన్నంపైననే జీవించుచున్నా అది లేకుంటే మాత్రం అంతాపాతికొక్క [illegible] మానవుని పెన్నబొక్కను [illegible]. కడుపులో మాడుతూవుంటే యేమీచేయజాలడు యేమీచేయలేమూగూడా. అందువల్లే యీ దరిద్రబాధల్ని తప్పించుకోటానికి యేమైనాచేయాల్సివుంటుంది. కాని యీమార్గాలనే జరుగుతూండాలో ము

Printed [illegible] Ramak[illegible] Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Bal[illegible] Reddy